"నా పదముగ్గురు పిల్లల్ని నిష్కారణంగా చంపేశారు." కుచేల్‌రావు లాయర్ లోకేశ్వర్రావు కేసి తిరిగాడు.


"అసలు ఈ డాక్టర్ సూర్యానికి ఈ రకం ట్రీట్‌మెంట్ చేతకాకపోతే, తగుదునమ్మా అంటూ నా భార్య మీదే ప్రయోగాలు చెయ్యాలా?"

లాయర్ లోకేశ్వర్రావు తాపీగా "కంగారుపడకు కుచేల్రావు. ఆ డాక్టర్ సూర్యం నీ పదముగ్గురు పిల్లలని నిజంగా చంపి ఉంటే వాళ్లని ఉరికంబం ఎక్కించకపోతే నా పేరు లోకేశ్వర్రావు కాదు."

తప్పకుండా ఆ సూర్యానికీ, వాడిలా ప్రజల ప్రాణాలతో ఆటలాడుకునే ఇతర డాక్టర్లకీ గుణపాఠం నేర్పాలి.

"అసలు ఏం జరిగింది?"

"కథ మొదటి నుంచీ చెప్తాను. నాకూ, సత్యభామకీ పెళ్లయిన అయిదు సంవత్సరాల దాకా పిల్లలు పుట్టకపోయేసరికి మాకు చాలా నిరుత్సాహం కలిగి డాక్టర్ సూర్యం గారి 'మాతా శిశు ప్రసూతి ఆస్పత్రికి' వెళ్లాము. ఆయన నాకూ,



# సత్యభామ సంతానం

## చాగంటి శివ సుబ్బారావు

నా భార్యకీ ఏవో పరీక్షలు చేసి, మాకు సంతానోత్పత్తి చేసే సామర్థ్యంలో ఏ లోపం లేదని స్పష్టం చేశారు. మొదట ఎండోమెట్రియోసిస్‌కి లాసర్ సర్జరీ సత్యభామకి చేశారు. కానీ ఫలితం లేకపోయింది. అప్పుడు ఆయన ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ చేయించాలని తీర్మానించారు. ఆ పద్ధతిలో నా

సత్యభామ పద్నాలుగురు పిల్లల్ని ఒకేసారి కనే అవకాశం ఉన్నా చివరికి ఒకే ఒక పిల్లవాడిని కనేలా ఆ ప్రొఫెసర్, డాక్టరు మమ్మల్ని మోసం చేశారు. అంటే పదముగ్గురు పిల్లల్ని వాళ్లు హత్య చేశారు. దీంట్లో ఏమీ సందేహం లేదు."

"నిజంగా ఆ డాక్టర్ సూర్యం అసమర్థత వలన గాని, నిర్లక్ష్యం వలనగాని నీకు ఇంకా పదముగ్గురు పిల్లలు కలిగే అవకాశాన్ని పోగొట్టటమేగాక, అట్టి సదరు పిల్లలను హత్య చేసినట్లయితే వాళ్ల మీద మెడికో లీగల్ కేసు పెట్టిస్తాను." లాయర్ లోకేశ్వర్రావు హామీ ఇచ్చాడు.

*** *** ***

"నేను చేసిన పరీక్షల ప్రకారం మీ జన్యురసాలలో ఏ విధమైన లోపం లేదు."

డాక్టర్ సూర్యం తన కన్సల్టేషన్ గదిలో కుచేలరావు సత్యభామలకు ప్రకటించారు.

"మరయితే మాకు పిల్లలు ఎందుకు పుట్టడంలేదు?" సత్యభామ ప్రశ్నించింది.

"అన్నీ సరిగ్గా ఉన్నా గర్భదానం జరగాలంటే పురుష వీర్యం స్త్రీలోని అండాలను చీల్చుకొని ఆ అండాల్ని పిండాలుగా మార్చగలగాలి. మీ విషయంలో అది జరగటంలేదు." డాక్టర్ స్పష్టం చేశాడు.

"అది మీ కెలా తెలిసింది?" ప్రశ్నించింది సత్యభామ.

"వెరీ సింపుల్. ఆ పిండాలు ఫెలోపియాన్ ట్యూబుల ద్వారా ప్రయాణం చేసి అక్కడ పెరగడం ప్రారంభిస్తాయి. ఇది మీ విషయంలో జరగకపోవడానికి కారణం అండం ఫెర్టిలైజేషన్‌కాకపోవడమే."

"అయితే ఇప్పుడు ఏం చెయ్యాలి?" సత్యభామ అడిగింది.

"ఇదే పూర్వపు రోజుల్లో అయితే ఏదో వీర్య వృద్ధికి మందులు పుచ్చుకోమనో, లేక దగ్గర బంధువుల పిల్లల్ని పెంచుకోమనో చెప్పేవాళ్లం." అలాంటి సలహా సత్యభామకి నచ్చలేదు. ఆ మందులు పనిచేస్తున్నాయో, లేదో పెంచుకున్న పిల్లల వల్ల మాతృ హృదయం అంతగా పులకించదు. పెంపుడు పిల్లలు సొంత పిల్లలు అవుతారా? కుచేల్రావు డాక్టరు గారి అభిప్రాయం పూర్తి చేయమన్నాడు.

"ఆ ఫెర్టిలైజేషన్ మీలో జరగటంలేదు కనక బయట ఒక టెస్టు ట్యూబులో జరిపించాలి. దాన్ని ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ అంటారు." సత్యభామకు సూటిగా చెప్పాడు డాక్టర్ సూర్యం.

"దాని వల్ల మనకు ఏమీ హాని జరగదుగా?" కుచేల్రావు భయం కనపర్చాడు.

"ఏం భయంలేదు. కాని కొన్ని సైడ్ ఎఫెక్ట్సు వచ్చినా అవే సర్దుకుపోతాయి."

"ఇదీ మీ ఆస్పత్రిలోనే చేస్తారా?" సత్యభామ అడిగింది.

"కాదు. దీని కోసం మిమ్మల్ని ప్రొఫెసర్ సంతాన గోపాలంగార్కి రిఫర్ చెయ్యాలి."

*** *** ***

ప్రొఫెసర్ సంతాన గోపాలం తను సొంతంగా ఇన్విట్రో లేబొరేటరీస్ స్థాపించి జన్యు శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఎందరికో ఈ పద్ధతిలో శిక్షణ ఇస్తున్నారు. ఇంగ్లండులో డాక్టర్ స్టెపిటోస్ బోర్నే క్లినిక్‌లో పది సంవత్సరాలు ప్రొఫెసర్ రాబర్ట్ ఎడ్వర్డ్సు, డాక్టర్ స్టెప్టోల వద్ద తర్ఫీదు పొంది తన ఆంధ్ర ప్రజకు సేవ చెయ్యాలని ఈ మధ్యనే హైదరాబాదు వచ్చి బ్రిటన్ సహాయంతో ఈ లేబొరేటరీస్ స్థాపించారు.

"డాక్టర్ సూర్యం, కుచేల్రావు, సత్యభామ ప్రొఫెసర్ గార్ని చూడ్డానికి రానే వచ్చారు. విషయ మంతా డాక్టర్ సూర్యం విశదీకరించాడు. ప్రొఫెసర్ సంతానం అంతా విని, ఆవిడకి సంబంధించిన కొన్ని ప్రశ్నలు వేసి, ఒక తేదీ ఇచ్చి ఆ రోజున రమ్మన్నారు.

నిర్ణయించిన ఆ రోజున ప్రొఫెసర్ గారు సత్యభామ నుంచి అండాలతో ఉన్న పదార్థాన్ని, కుచేల్రావు శుక్లాన్ని తీసి భద్రపరచుకున్నారు. మళ్లీ రెండు రోజులు అయ్యాక ఆ దంపతుల్ని రమ్మన్నాడు.

మైక్రోస్కోప్ క్రింద కుచేల్రావు వీర్యాన్ని పరీక్షించాడు. అందులో ఎన్నో ఏక జీవులు చేపల్లా ఈదుతున్నాయి. అయితే ఆ నెల సత్యభామలో పద్నాలుగు అండా లున్నాయి. కాని అందులో ఎనిమిది మాత్రమే పనికివస్తాయని నిర్ణయించాడు ప్రొఫెసర్. కుచేల్రావు వీర్య కణాల్ని ఒక సన్నని స్టిపెట్‌తో లాగి ఆ ఎనిమిది గ్రుడ్లలోకి ఇన్‌జెక్టు చేసి ఫెర్టిలైజ్ చేశాడు. అలా ఆ ఎనిమిది అండాలు టెస్టు ట్యూబులలో ఎనిమిది పిండాలుగా మారాయి.

రెండు రోజుల తర్వాత కుచేల్రావు, సత్యభామ కూర్చున్న కన్సల్టేషన్ గదిలోకి ఆ టెస్టు ట్యూబులు తీసుకుని వచ్చి ప్రొఫెసర్ చూపించాడు. మొదట పద్నాలుగు ఉన్న సంగతి, ఇప్పుడు ఎనిమిది పిండాలు ఉన్న విషయం విని కుచేల్రావు, సత్యభామ ఆశ్చర్యపోయారు.

"ఇప్పుడు ఈ ఎనిమిది పిండాలను స్త్రీలో ప్రవేశపెడితే అవి ఫలోపియన్ ట్యూబ్ గుండా గర్భాశయంలోకి ఈదుకుంటూ పోయి, అక్కడ స్థిరపడి పెరుగుతాయి." ప్రొఫెసర్ గారు తెలియజేశారు.

"అయితే ఈ ఎనిమిది పిండాలూ మా పిల్లలేనన్నమాట!" సత్యభామ కుతూహలం కనబర్చింది.

"అవును. అయినా ఒకటి లేక రెండు పిండాలకంటే ఎక్కువ అమర్చడం మంచిది కాదు." ప్రొఫెసర్ చెప్పాడు.

"అదేం పని! కుక్కలు, పిల్లులు ఒకేసారి పది పిల్లల వరకు పెడతాయి. మనుషులకు అలా ఎందుకు వీలుకాదు? ఆ ఎనిమిది పిండాలూ నా పిల్లలే." కుచేల్రావు పుత్రవాత్సల్యం కనపర్చాడు.

"అయితే ఒక పనిచేద్దాం. ఈ ఎనిమిదింటిలో మగపిల్లలుగా అయేవాటిని మాత్రమే అమర్చండి." సత్యభామ సలహా ఇచ్చింది.

"పిండాలని బాగా మేగ్నిఫై చేసి అవి ఆడా, మగా తెలుసుకొనే పరిశోధనలు ఇంకా జరుగుతున్నాయి. ఈ స్థితిలో పిండాల జాతిని తెలుసుకోటం కష్టం."

ప్రొఫెసర్ గారితో అలా ఎంతో సేపు తర్జనభర్జన చేశాక వాటిలో బాగా బలంగా ఉన్నాయనుకున్న నాలుగు పిండాలను సత్యభామ గర్భంలో అమర్చేలా ఆయన్ని ఒప్పించారు. మిగతా నాలుగు పిండాల్ని ప్రొఫెసర్ సంతాన గోపాలం గారి పరిశోధనలకు వదిలిపెట్టారు.

"ఈ నాలుగు పిండాలనూ మంచులో ఘనీభవింపచేసి మా ఎంబ్రియో బ్యాంకులో ఉంచుతాను. తర్వాత మీ ఇష్టం వచ్చినప్పుడు మళ్లీ ఇదే విధంగా ఉపయోగించుకోవచ్చు." ప్రొఫెసర్ సలహా చెప్పారు.


"అమ్మో! నా మిగతా నలుగురు పిల్లలూ అలా మంచులో బాధపడ్డం నాకు ఇష్టంలేదు!"

కుచేల్రావు ఒక బాధ, సంతృప్తి కలిసి కనిపించాడు.

ఆ తర్వాత ప్రొఫెసర్ గారు నాలుగు పిండాలను సత్యభామ గర్భాశయంలో అమర్చి ఈ కేసు డాక్టర్ సూర్యానికి బదిలీ చేశారు.

*** *** ***

ప్రతివారం సత్యభామ సూర్యం ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకుంటూనే ఉంది.



పన్నెండు వారాలయాక ఆవిడ నవమాసాలు నిండిన దానిలా కనిపిస్తోంది. కడుపులో పోటు ప్రారంభమయింది. డాక్టర్ సూర్యం ఆవిడికి అల్ట్రా సౌండ్ పరీక్ష చేయించాడు! శబ్ద తరంగాలు గర్భ సంచీలోని పిండాల్ని తాకి పరావర్తనం చెందిన టీ.వి. తెర మీద ఆ నాలుగు ఆకారాలు స్పష్టంగా చూపటమే కాకుండా, ఫిల్ములు కూడా తీసుకునే వీలు కలిగించాయి.

అందులో ఒక పిల్లవాడు చాలా అనాకారి, మెలికలు తిరిగి, కుంటిగా, పేగులు బయటకు తోసుకొచ్చి ఎదగని గుండెకాయతో కనిపించాడు.

ఇంకో పిల్లకి డయాఫ్రమేటిక్ హెర్నియా *[Diaphragmatic Hernia]* వచ్చి, కడుపులోని అవయవాలు ఛాతీలోకి చొచ్చుకొచ్చి, ఊపిరితిత్తులకు ఒత్తిడి కలుగజేస్తున్నాయి.

ఒక పిల్లవాడికి మూత్రం బంధింపబడిన మూత్ర కోశం అతిపెద్దగా ఉబ్బి తల్లిని కూడా బాధపెడుతోంది.

అయితే చివరకు ఒక పిల్లమాత్రం ఏ అవకరాలూలేకుండా ఆరోగ్యంగా ఉన్నట్లు పరీక్షలు తెలియజేశాయి.

ఈ రూపాలన్నీ సత్యభామ కళ్లతో అల్ట్రాసోనిక్ స్కీన్ మీద చూసింది. తన కడుపులో నలుగురు పిల్లలు చేసే అట్టహాసానికి తట్టుకోలేక, నాలుగు పిండాల్ని తన గర్భంలో అమర్చమన్న కోరిక ఎంత తెలివితక్కువదో అర్థం చేసుకున్నా కుచేల్రావు మాత్రం ఇంకా తన మిగతా నీడలేని పది మంది తప్పిపోయిన పిల్లల కోసం విచారిస్తూనే ఉన్నాడు.

డాక్టర్ సూర్యం అనాకారిగా ఉన్నా డయాఫ్రమ్ లోపం ఉన్న ఇద్దరి పిల్లల్ని సెలక్టివ్ రిడక్షన్ లేక టెర్మినేషన్ సిద్ధాంతం ప్రకారం తీసెయ్యాలని సలహా ఇచ్చాడు. అమ్నియో సింటెసిస్ పరీక్ష ప్రకారం అమ్నియాటిక్ ద్రవంలో తేలే మిగతా ఇద్దరి పిల్లలకీ జన్యు లోపాలేమీ లేవని తేలింది. వాళ్ల శరీరాలలోకి తల్లి గర్భాశయం ద్వారా సూది గుచ్చి, రక్తం, మూత్రం తీసి పరీక్షించాడు. ఈ విధంగానే మందులు కూడా ఇంజెక్టు చేస్తున్నాడు.


"లోపాలతో ఉన్న ఇద్దరు పిల్లల్ని వెంటనే హతం చెయ్యకపోతే మిగతా ఇద్దరి ప్రాణాలకూ ముప్పు, లేక గర్భకోశంలో స్వేచ్ఛగా పెరిగేందుకు స్థలం చాలక అవకరాలతో పుట్టవచ్చు. అసలు అన్ని పిండాల్నీ పూర్తిగా తోడేస్తే, కావాలంటే మళ్లీ మొదటి నుంచి ప్రారంభించవచ్చు." డాక్టరుగారు స్పష్టీకరించారు.

అన్ని పిండాల్ని లాగేసే పనికి కుచేల్రావు ఒప్పుకోలేదు. మూత్ర బంధనంతో బాధపడే పిల్లాడి మాటేమిటని సత్యభామ అడిగింది.

"దానికి ఒక ప్రయోగాత్మక గర్భస్థ పిండ శస్త్ర చికిత్స చెయ్యాలి. ఇది ప్రయోగాత్మకం అని మీరు గ్రహించాలి. అనుమతి పత్రం మీద ఇద్దరూ సంతకాలు చెయ్యాలి."

ఒక పిల్లవాడిని, పిల్లను దక్కించుకొనే అవకాశానికి ఇంతకంటె గత్యంతరం లేక ఆ దంపతులు ఈ ప్రక్రియ అంగీకరించారు.

డాక్టర్ సూర్యం సత్యభామకు నొప్పి తెలియకుండా మత్తు మందు ఇచ్చాడు. కింది కడుపు తెరిచాడు. గర్భకోశానికి చీలిక చేశాడు. అష్టవంకరలతో ఉన్న పిల్లవాడిని, డయాఫ్రమ్




లోపంతో ఉన్న పిల్లను బయటికి తీశాడు.

అసలు క్రింద కడుపు తెరవకుండానే ఈ ఇద్దర్నీ గర్భస్రావం చేయవచ్చు. పాతపద్ధతిలో సూదులతో గుచ్చి చంపేవారు. ఒక్కోసారి ఆ చిన్ని గుండెలోకి గాలి ఇంజెక్టు చేసేవారు. ఇప్పుడు పొటాషియమ్ క్లోరైడ్ ఇంజెక్షను ఇస్తున్నారు. అల్ట్రాసౌండ్ స్కీన్ మీద చూసే కార్డియోగ్రాం వంకరలు లేని నిలువు గీత గీస్తుంది. అప్పుడు ఆ మృత పిండం బయటకు వస్తుంది.

కాని సత్యభామ ఒక కొడుకు మూత్రపిండంలో లోపాన్ని సవరించేందుకు ఎలాగూ తల్లి గర్భకోశం తెరిచి, పుట్టబోయే వాడికి శస్త్ర చికిత్స చెయ్యాలి. ఆ పనితోబాటు ఈ రెండు పిండాల్నీ కూడా బయటకు తీసేశాడు డాక్టర్ సూర్యం.

మూత్రం పోని మూడు నెలల శిశువుకు ఒక సన్నని ప్లాస్టిక్ కెథిటర్ మూత్రకోశంలోకి అమర్చాడు. ఆ పిల్లవాడు పుట్టేదాకా అది అలాగే ఉండాలి.

అంతా బాగానే ఉంది. మరో మూడు నెలలు గడిచాయి. కడుపులో వాడు ఆ మూత్ర కట్టు నీరు దించే గొట్టాన్ని లాగిపారేసుకున్నాడు. మళ్లీ మూత్రం కట్టింది, పొట్ట ఉబ్బింది, సత్యభామ కడుపు నొప్పి ఎక్కువయింది. ఆసుపత్రిలో పరీక్షలు పూర్తి చేసి ట్రీట్‌మెంట్ ఇచ్చే లోపల సత్యభామకు పురుడు వచ్చేసింది. మూత్ర వ్యాధితో బాధపడే పిల్లవాడికి ఓ మూత్రపిండం అసలు పనిచేయటంలేదు. పొట్ట ఉబ్బి ఉంది. ఈ అవలక్షణాలన్నీ సరిచెయ్యవచ్చు. కాని ఇతర కారణాల వల్ల వాడు ఆరు గంటలు బ్రతికి చచ్చిపోయాడు. వాడి చావుకు అసలు కారణాలు తెలుసుకునేందుకు పోస్టుమార్టమ్ చెయ్యాలన్నారు. కాని కుచేల్రావు తన ముద్దు బిడ్డ శరీరాన్ని ముక్కలు చెయ్యటానికి ఒప్పుకోలేదు.

నవ్యంగా పుట్టిన పిల్లని ఇంక్యుబేటర్‌లో పెట్టి ఏ ఇన్‌ఫెక్షన్ రాకుండా నాలుగు నెలలు జాగ్రత్తగా, కాపాడి, కుచేల్రావు, సత్యభామలకి అప్పగించారు మాతా శిశు ప్రసూతి ఆసుపత్రి నర్సులు. ఆ పిల్ల మామూలుగా ఆరోగ్యంగా ఇంట్లో- పెరుగుతూ తల్లిదండ్రులను మురిపిస్తున్న సమయంలో అకస్మాత్తుగా కుచేల్రావుకి తన తప్పిపోయిన పదముగ్గురు పిల్లలు జ్ఞాపకం వచ్చారు. వాళ్లంతా ఉంటే తను ఇంట్లోనే ఒక కిండర్‌గార్టెన్ నడిపేవాడుగా? అంతే! లాయర్ లోకేశ్వర్రావుని సంప్రదించడానికి వెళ్లాడు.

*** *** ***

లాయర్ లోకేశ్వర్రావు ధర్మయుద్ధం చెయ్యదలుచుకున్నాడు. ఇది ఒక మెడికో లీగల్ కేసు. ఇందులో ఉన్న మెడికల్ పాయింట్లు చాలా అర్థం చేసుకోవాలి.

డాక్టర్ సూర్యం గారు లోకేశ్వర్రావుని ఎడ్యుకేట్ చెయ్యాలి. కుచేల్రావు అమాయకుడు. పుత్ర ప్రేమేగాని కుటుంబానికి సంబంధించిన సాంఘిక, ఆర్థిక, ఆరోగ్య విషయాల అవగాహనలేదు. ఇంక సత్యభామ స్వంత అభిప్రాయాలు లేని ఒక మామూలు మనిషి.

"మీరూ, ప్రొఫెసర్ సంతాన గోపాలం గారూ, తన పదముగ్గురి పిల్లలను హత్య చేశారని కుచేల్రావు గారు అభియోగం చేస్తున్నారు." చెప్పాడు లోకేశ్వర్రావు.

"ఎలా? ఆ పిండాలు పోగొట్టటం, హత్య లెలా అవుతాయి. పిండాలను తల్లిదండ్రుల సమ్మతితో తియ్యడానికి ఎంఆర్‌టిపి శాసనమే ఉంది." స్పష్టం చేశాడు డాక్టర్.

"అది పాయింట్ కాదు. మీకు చాతకాని వైద్యం శస్త్ర చికిత్సలు చేసి ఆ పసికందుల్ని పొట్టనపెట్టుకున్నారట!" అసలు పాయింటు చెప్పాడు లాయర్.

"అదీ అబద్ధమే! నాకు చాతకాకపోతే ప్రపంచంలో ఎవరికీ ఈ సంగతి తెలియదన్నమాటే! గర్భస్థ శిశు శస్త్ర చికిత్సలో ప్రయోగాలు చేస్తున్న వేన్ యూనివర్సిటీలో హాజ్‌జల్ 'ఆసుపత్రి' జన్యు ప్రసూతి శాస్త్ర విభాగం హెడ్ డాక్టర్ మార్క్ ఇవాన్స్, సాన్‌ఫ్రాన్‌సిస్కోలోని కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన డా. మైకేల్ హారిసన్, డా. ఫ్లాట్లతో 1982 నుంచి వారి ప్రయోగాలలో సాయం చేసి ఈ మధ్యనే హైదరాబాదు వచ్చాను." ఒక్కముక్కలో

ఆయన అనుభవం వెళ్లగక్కాడు సూర్యం.

"మీ బయోడేటా కాదండీ నాకు కావలసింది! మీరు ఇదివరకు ఇలాంటి ఫీటల్ సర్జరీలు చేశారా? ఇందులో మీకు స్పెషలైజేషన్ ఉందని ధ్రువీకరించే డిగ్రీ ఉందా?" లాయర్ గారు అసలు విషయం తేల్చుకోదలచారు.

"కొత్తగా వచ్చే శస్త్ర చికిత్స ప్రక్రియలలో స్పెషల్ కోర్సులు, డిగ్రీలు రావటానికి కొంత టైమ్ పడుతుంది. ముందే చెప్పానుగా ఇది ప్రయోగాత్మక చికిత్స అని!" విశదం చేశాడు సూర్యం.

"అంటే మీకు ఫీటల్ సర్జరీలో క్వాలిఫికేషన్ లేకుండానే కత్తి పట్టారన్నమాట."

"అలా అనకండి. అమెరికా అనుభవాన్ని చెప్పానుగా."

"అసలు ఇంతకుముందు మీరు ఇలాంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేశారా?"

"నేను ఫీటల్ మెడిసన్ అండ్ సర్జికల్ సొసైటీ సభ్యుడిని. ఇంతకుముందు డజన్ల కొద్దీ గొర్రెల మీద ఈ ఆపరేషన్లు విజయవంతంగా చేసి ఆ సొసైటీకి పేపర్లు వ్రాశాను."

"జంతువుల సంగతి కాదండీ మనుషుల గురించి నే నడిగేది."

"ఇదివరకు ముగ్గురు ఆడవాళ్ల మీద ఈ ప్రయోగం చేశాను. కాని పిండాలు మాత్రం నిలవలేదు."

"అదీ సంగతి. మీ పద్ధతి మనుషుల మీద పనిచెయ్యదని తేలిపోయిందన్నమాట."



## విద్యార్థులంటే ఇలా ఉండాలి

ఉపాధ్యాయ వ్యవస్థకే నూతన తేజం సమకూర్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మైసూరు విశ్వవిద్యాలయం నుంచి కలకత్తా విశ్వవిద్యాలయంకు వెళ్లే సందర్భంలో జరిగిన చిన్న సంఘటన ఇది. వారిని స్టేషన్ తీసుకు వెళ్లేందుకుగాను మైసూరు రాజా గారు గుఱ్ఱపు బగ్గీని ఏర్పాటు చేశారు. వారి ఇంటి ముందు గుఱ్ఱపు బగ్గీ సిద్ధంగా ఉంది. రాధాకృష్ణన్ గారు ఎంత వారిస్తున్నా వినిపించుకోకుండా రెండేళ్ల నుంచి వారి దగ్గర చదువుతున్న వారి పాత విద్యార్థులు బండికి కట్టిన గుఱ్ఱాలను విడిచేసి, వారిని బలవంతంగా బండిలో కూర్చుండబెట్టి స్టేషన్ వరకు ఆ బండిని లాక్కువెళ్లారు. అప్పుడు మైసూరు వాను లంతా ఉపాధ్యాయుడి పట్ల విద్యార్థులు చూపిన ఈ గౌరవ ఆదరాభిమానాలకు ఆశ్చర్య చకితు లయ్యారు. [ఆ మహనీయుని జనన మరణాలు 5-9-1888... 16.4.1975]

సేకరణ: మా.శ్రీ.రాజు [పాల్వంచ]

"కాని ఫీటల్ సర్జరీ హైపోథీసిస్ ధ్రువీకరింపబడింది. జంతువుల మీద ఆపరేషన్లు విజయవంతం అయితే అవి సాధారణంగా మనుషుల మీద కూడా విజయం కావలసిందే."

"అలా జరగలేదు కదండీ!"

"జ్వరం వచ్చి ఎవరైనా చస్తే జ్వరానికి చేసిన చికిత్స తప్పంటామా?"

"అది స్టాండర్డ్ ట్రీట్‌మెంట్ అవాలిగా."

"సత్యభామ పన్నెండు పిండాల్ని కావాలని తీసేశాము. మూత్రకోశం వ్యాధి పిల్లాడు సర్జరీ వల్ల చావలేదు."

"మీరు చేసింది ఇంకా ప్రయోగాత్మక ప్రక్రియ అని ఒప్పుకుంటున్నారు. క్వాలిఫికేషను లేదు."

"ఇలాంటి సందర్భాలలో ఈ చికిత్స కోసం వచ్చే వాళ్లకి దీని ప్రయోగాత్మక స్థితిని గూర్చి ప్రమాదం వచ్చినా ఎదుర్కోవాలని ఎంతో నచ్చచెప్పి, వాళ్లతో 90 పేజీల అంగీకార పత్రం సంతకం చేయించుకుంటాము."

"అలాగా!"

"అయినా వాళ్లు ఆ టెన్షన్‌లో అదంతా అర్థం చేసుకోరు. అప్పుడే ఒక లాయర్ చేత ఈ అంగీకార పత్రాన్ని ఎగ్జామిన్ చేయించుకోరు."

"ఓహో!"

"ఇలాంటి ప్రయోగాత్మక ప్రక్రియలు పరిపాటి అయ్యే వరకు ఇలా అనుమానాలు వస్తూనే ఉంటాయి. ఈ రకం పరిశోధనలే పూర్వం జరిగి ఉండకపోతే ఈనాడు మీరులాభం పొందుతున్న మందులు, శస్త్ర చికిత్సా ప్రక్రియలు, పరికరాలు మీకు లభించేవా?"

"రైట్. యు హేవ్ ఎ పాయింట్. అయినా మీకు కుచేల్రావు ఇన్‌ఫారమ్డ్ కన్‌సెంట్ ఇచ్చాడు. డామిట్, కథ అర్థం తిరిగింది! ఇక వెళ్లొస్తా."



# నూర్జహాన్ గానాభిమాని లత

లతా మంగేష్కర్ పేరు, ఆమె పాట వినని వారు దేశంలో లేరంటే అతిశయోక్తి కాదు. భారతదేశపు గాన కోకిలగా కీర్తి పొందిన లత పాడినన్ని పాటలు [రికార్డులు] మరెవరూ, ఇంతవరకూ పాడలేదు. అర్థశతాబ్ది క్రితం 'లత' బాలనటిగా చిత్ర సీమలో ప్రవేశించింది. తర్వాత యువ నటిగా మరాఠీ చిత్రాల్లో నటించింది. కొన్ని చిత్రాలకు సంగీత సారథ్యం కూడా వహించింది. అయితే గాయనిగానే 'లోకప్రియ' అయింది లత.

లతకు తొలుత 'ఆప్‌కీ సేవామే' చిత్రంలో కోరస్ సాంగ్. లో పాడినందుకు ముప్పై రూపాయలు ముట్టాయి. ఆ తర్వాత బొంబాయి టాకీస్ వారి 'మజ్‌బూర్' [49] చిత్రంలో సోలోసాంగ్ పాడినందుకు అరవై రూపాయలు ముట్టాయి. అలాంటి లత పాటకు ఆ మధ్య యాభై వేల వరకు ముట్టచెబుతారని వినికిడి!

ఇంత గొప్ప గాయనికి - నటి, గాయని నూర్జహాన్ పాటలంటే ఎంతో ఇష్టం. లత రంగంలో ప్రవేశించిన తొలి రోజుల్లో నూర్జహాన్ నటిగా, గాయనిగా గొప్ప పేరు ప్రఖ్యాతు లార్జించింది. 'దిల్, విలేజ్ గర్ల్, అన్‌మోల్ ఘడీ, జుగ్నూ' వంటి 40వ దశకంలో నూర్జహాన్ నటించిన చిత్రాలు అఖండ విజయం సాధించాయి. అందులో ఆ పాటలు తేనె సోనల్లా మధురంగా ఉండటంతో ఆమెకు ఎంతో మంది అభిమాను లేర్పడ్డారు. అందులో లతా మంగేష్కర్ ఒకరు.

దేశ విభజన తర్వాత నూర్జహాన్ పాకిస్తాన్‌లో స్థిరపడిపోయింది. అక్కడి చిత్రాల్లో నటిస్తూ పాడుతూంది. మూడు దశాబ్దాల క్రితం ఒకసారి లతకు, నూర్జహాన్ పాట ఆమె నోట పాడుతుంటే వినాలనే కోరిక పుట్టింది. భారతదేశ సరిహద్దు దగ్గర ఒక తేదీ నిర్ణయించుకుని కలుసుకున్నారు. నూర్జహాన్ చేత తనకి నచ్చిన పాటలు పాడమని పాడించుకుంది లత. ఎంతో ఆనందించి, అభినందించింది కూడా. నూర్జహాన్ - లతచేత కొన్ని పాటలు పాడించుకుని ఆనందించి ఆశీర్వదించింది.

ఆ రోజుల్లో ఒకరి గొప్పదనాన్ని - మరొకరు మెచ్చుకుని, అభినందనలలు తెల్పుకుంటుండేవారు. మరి ఈనాడో? ఎవరికివారు తామే గొప్పకళాకారులమని స్వంత డబ్బా వాయించుకుని మురిసిపోతున్నారు!

సేకరణ: 'అరిపాక